# పత్రికా ప్రకటన

తేది. 01.04.2018.

## రాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో దొంగతనాలు చేసే నలుగురు నిందితులు అరెస్ట్

*వారి వద్దనుండి సుమారు రూ.6.5 లక్షల విలువ చేసే 200 గ్రాముల బంగారం మరియు 500 గ్రాముల వెండి స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు మరియు ఇళ్ళ దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.31.03.2018వ తేదిన విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారము మేరకు నలుగురు పాత నేరస్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు విజయవాడ నగరంలో అజిత్ సింగ్, నున్న, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్దనుండి దొంగిలించిన రూ.6.5 లక్షల విలువ చేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

1) తిల్లరి దుర్గారావు అలియాస్ పిచ్చి దుర్గారావు (26)
2) షేక్ నాగుర్ (19)
3) దేవరకొండ దుర్గారావు అలియాస్ అఘెరా (25)
4) దేవరకొండ గోపి అలియాస్ పిట్ట (24)

విచారణలో...పై నిందితులు విజయవాడకు చెందినవారు, చిన్న నాటి నుండి వీరు నలుగురు చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలు చేసి వాటి ద్వారా వచ్చే సంపాదనతో వారి చెడు వ్యసనాలు తీర్చుకొవచ్చు అని ఈ క్రమంలో వీరు పగటి సమయంలో రోడ్లుపై తీరుగుచూ తాళాలు వేసి ఉన్న ఇళ్ళను నిశితంగా గమనించి రాత్రి సమయంలో ఇళ్ళ తాళాలు పగలగొట్టి, లోపలికి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతూ ఉంటూరు. తిల్లరి దుర్గారావు మరియు షేక్ నాగూర్ గతంలో దొంగతనం చేసి అరెస్టు కాపడి జైయిల్‌కు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి మరలా వారి పాత ప్రవృత్తిని మానక మరలా దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

బెయిల్ పై బయటకు వచ్చిన తరువాత తిల్లరి దుర్గారావు మరియు షేక్ నాగూర్ వారి పాత స్నేహితులైన దేవరకొండ దుర్గారావు (25), దేవరకొండ గోపి (22)తో కలసి విజయవాడ నగరంలోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో-6, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-5, భవానిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం-12 నేరాలకు పాల్పడటం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.31.0.2018న విజయవాడ, సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారము మేరకు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.6.5 లక్షల విలువగల 200 గ్రాముల బంగారం మరియు 500 గ్రాముల వెండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ లా అండ్ ఆర్డర్-2 ఇంచార్జ్ ఏడిసిపి శ్రీ షేక్ నవాబ్ జానీ గారు, వెస్ట్‌జోన్ ఏసిపి శ్రీ జి.రామకృష్ణ గారు, సిసిఎస్ ఏసిపి శ్రీ వర్మ గారు పాల్గొన్నారు.

--xx--